TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 19 | 12-6-2025 గురువారం | పేజీలు : 4 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, M Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagir




(సందేశం టైమ్స్) జూన్11 : ఉత్కంఠ నడుమ కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద ఉన్న శాఖల్లో ముఖ్యమైన హెూంశాఖ, విద్య, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవల ప్మెంట్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలను అట్టిపెట్టుకుని మిగిలిన శాఖలను కేటాయించారు. జి.వివేక్ వెంకటస్వామికి క్రీడ, కార్మిక, న్యాయ శాఖలను కేటాయించారు. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను ఇచ్చారు. ఇక వాకిటి శ్రీహరికి వాణిజ్యం, పశు సంవర్ధక శాఖలను కేటాయించారు.





## మాట నిలబెట్టుకున్న సర్కార్..నిధుల విడుదల

అమరావతి, .(సందేశం టైమ్స్) జూన్11: తల్లులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు (గురువారం) తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. రేపే (జూన్ 12) తల్లికి వందనం నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద వారివారి ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయనుంది.

మిగతా 2లో...

## ప్రభాకర్ రావుకు మరోసారి నోటీసులు



(సందేశం టైమ్స్) జూన్11: ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారించారు. ఈ విచారణ దాదాపు 9 గంటల పాటు కొనసాగింది. విచారణ సందర్భంగా ఆయన నుంచి రెండు మొబైల్ ఫోన్లను సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అయితే, ఈసారి విచారణ ముగిసినప్పటికీ కేసులో ఇంకా కీలక అంశాలపై స్పష్టత అవసరమైన నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన మరోసారి హాజరు కావాలంటూ అధికారులు ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేశారు. తద్వారా ఆయన మరోసారి సిట్ ముందు హాజరుకానున్నారు.

## ఆరోగ్య తెలంగాణ

## అంగన్వాడీలతోనే సాధ్యం : కాంతి వెస్లీ



జూబ్లీహిల్స్, .(సందేశం టైమ్స్) జూన్11: ఆరోగ్య తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలతోనే సాధ్యమవుతుందని తెలంగాణ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంచాలకులు కాంతి వెస్లి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్‌లోని ఆరోగ్య నగర్ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి ఇ. అక్కేశ్వర్ రావులతో కలిసి ప్రారంభించారు.

మిగతా 2లో...

## 50 నిమిషాల పాటు కొనసాగిన కేసీఆర్ విచారణ



హైదరాబాద్ .(సందేశం టైమ్స్) జూన్11: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. కేసీఆర్‌ను 50 నిమిషాల పాటు విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై కమిషన్‌కు కేసీఆర్ నివేదిక ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను కూడా కమిషన్‌కు కేసీఆర్ అందజేశారు. కమిషన్ అడిగిన ప్రతి ప్రశ్నకు ఆధారాలతో సహా నివేదిక సమర్పించారు కేసీఆర్. విచారణ అనంతరం బయటకు వచ్చిన కేసీఆర్ నేరుగా తన కారులో ఎక్కి కూర్చున్నారు. అనంతరం అక్కడున్న పార్టీ శ్రేణులకు కేసీఆర్ అభివాదం చేశారు. కేసీఆర్ కారులోనే హరీశ్‌రావు కూడా వెళ్లారు. ఇక కేసీఆర్ బయటకు రాగానే జై కేసీఆర్.. జై తెలంగాణ అని పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఇక ఉదయం 9.30 గంటల సమయంలో ఎర్రవల్లి నుంచి కేసీఆర్ హైదరాబాద్‌కు బయల్దేరారు. సరిగ్గా ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్ లోని బీఆర్‌కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పద్మారావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మహముద్ అలీ బీఆర్‌కే భవన్‌లోకి వెళ్లారు.

## కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు : హరీశ్‌రావు



హైదరాబాద్ :.(సందేశం టైమ్స్) జూన్11: తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

## గిరిజన జాతి మరింత జాగృతం కావాలి..

### ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం



హైదరాబాద్:.(సందేశం టైమ్స్) జూన్11: గిరిజన జాతి మరింత జాగృతం కావాలని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. 1961లో నాటి జనాభా గణన సందర్భం గా రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా ప్రచురించిన పుస్తకాన్ని తెలుగులో ప్రొఫెసర్ జాటోత్ రాజారాం, ఆంగ్లంలో ముదావత్ రాము నాయక్ అనువదించారు. '1961లో బంజారా గిరిజనుల జీవనం' పుస్తకాన్ని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ ఎం.కోదండరాం ఆవిష్కరించి మాట్లాడారు.

మిగతా 2లో...

## శ్రీధర్ ఆస్తులపై ఏసీబీ అధికారుల ఫోకస్

హైదరాబాద్,.(సందేశం టైమ్స్) జూన్11: నగరంలోని మలక్‌పేట్‌లో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎస్ఈ) నూనె శ్రీధర్ నివాసంలో ఏసీబీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. కరీంనగర్‌లో శ్రీధర్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు హైదరాబాద్ తరలించారు. ఏసీబీ సోదాల్లో శ్రీధర్ ఆస్తుల చిట్టా మొత్తం బయటకు వస్తోంది. మార్చి 2న ఓ ఫామ్ హౌస్‌లో శ్రీధర్ తన కుమారుడి హల్దీ, సంగీత్ ఫంక్షన్లను ఘనంగా నిర్వహించారు.

మిగతా 2లో...

# గిరిజన జాతి మరింత జాగృతం కావాలి..

గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు 1961లో బంజారా గిరిజనుల జీవనం పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. బంజారాల జీవితాన్ని ప్రతిబింబించే ఆనాటి గిరిజనుల జీవన స్థితిగతులపై రూపొందించిన ఆంగ్ల మోనోగ్రాఫ్ ను నేటితరాలకు ఉపయోగపడేలా తెలుగులో అనువదించడం అభినందనీయ మన్నారు. గిరిజన జాతి జాగృతం కోసం ఇలాంటి పుస్తకాలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందన్నారు.

పుస్తక ప్రతులను ప్రభుత్వ అధికారులకు అందజేయాలని, అప్పుడు బంజారా గిరిజనుల జీవనం, వారి సంస్కృతి, సంప్రదాయాలు అందరికీ తెలుస్తాయని అన్నారు. కార్యక్రమానికి తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధి డి.ఎస్.ఎస్.ఆర్. కృష్ణ అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షుడు అంగోత్ రాంబాబునాయక్, ప్రేమ్‌చంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ ఆస్తులపై ఏసీబీ అధికారుల ఫోకస్

అంతేకాకుండా మార్చి 6న థాయిలాండ్‌లో కొడుకు వివాహం జరిపించారు. అలాగే మార్చి 9న నాగోల్‌లోని శివం కన్వెన్షన్ హాల్‌లో ఎంతో వైభవంగా రిసెప్షన్‌ను చేశారు. కొడుకు వివాహం కోసం పెద్ద మొత్తంలో కోట్ల రూపాయలు గుమ్మరించినట్లు ఏసీబీ గుర్తించింది. శ్రీధర్ ముందు పలు డాక్యుమెంట్లను పెట్టి మరీ ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. శ్రీధర్ కూడబెట్టిన ఆస్తులపై ఏసీబీ అధికారులు దృష్టిసారించారు.కాగా.. గతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్ద పనిచేసిన శ్రీధర్‌పై ఏసీబీ అధికారులు ఆదాయానికి మించి ఆస్తుల కేసును నమోదు చేశారు. ఈరోజు ఉదయం నుంచి తెలంగాణలో శ్రీధర్‌కు సంబంధించి 20 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇరిగేషన్ సీఏడీ డివిజన్ 8లో శ్రీధర్ పనిచేస్తున్నారు. చొప్పదండిలోని ఎస్సారెస్పీ క్యాంపు కార్యాలయంలో ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఇరిగేషన్ శాఖలో ప్రాజెక్టులు కట్టబెట్టి వందల కోట్లు సంపాదించారన్న ఆరోపణలపై సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్, కరీంనగర్, బెంగళూరులో సోదాలు జరుగుతున్నాయి. బెంగళూరులో నాలుగు చోట్ల హైదరాబాద్‌లో ఆరు చోట్ల, కరీంనగర్‌లోని కాళేశ్వరం ప్రాజెక్ట్ కార్యాలయంతో పాటు తొమ్మిది చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి.శ్రీధర్‌కు సంబంధించిన బంధు మిత్రులు, కుమారుడితో పాటు తన సన్నిహితుల ఇళ్లలోనూ సోదాలు జరుగుతున్నాయి. కాళేశ్వరంలో కీలకమైన గాయత్రీ పంప్ హౌస్ బాధ్యతలను శ్రీధర్ చూశారు. గాయత్రీ పంప్ హౌస్‌లను బాహుబలి మోటార్లుగా భావించింది గత ప్రభుత్వం. చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలంలో భారీ పంప్ హౌస్‌లు నిర్మించిన విషయం తెలిసిందే.

# మాట నిలబెట్టుకున్న సర్కార్..నిధుల విడుదల

ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది సర్కార్. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు అర్ధరాత్రి నుంచే నిధులు విడుదలకానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం పథకం అమలు కానుంది.

అడ్మిషన్లు పూర్తి అయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమకానున్నాయి. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేస్తూ ఈరోజు అర్ధరాత్రికి ప్రభుత్వం జీవో విడుదల చేయనుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలను ప్రభుత్వం అమలు చేసిన విషయం తెలిసిందే. ఇక తల్లికి వందనం నిధుల విడుదల చేయాలన్న నిర్ణయంతో ఇచ్చిన మాటను నిలుపుకుంది కూటమి సర్కార్.విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా అమ్మలకు అభినందనలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో మహిళా మణులకు కానుకగా తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. సూపర్ సిక్స్‌లో ముఖ్యమైన హామీ అమలు చేస్తూ సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చాలా సంతోషమన్నారు. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ 'తల్లికి వందనం' పథకం అందుతుందని తెలిపారు. 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు ప్రభుత్వం జమ చేయనుందన్నారు. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం ఇస్తామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం.. తల్లికి వందనం అమలుతో ముఖ్యమైన మరో హామీ నెరవేర్చిందంటూ మంత్రి లోకేష్ వెల్లడించారు.

# ఆరోగ్య తెలంగాణ అంగన్వాడీలతోనే సాధ్యం : కాంతి వెస్లీ

ఈ సందర్భంగా అంగన్వాడీ చిన్నారులతో, సిబ్బందితో నిర్వహించిన అమ్మ మాట.. అంగన్వాడీ బాట ర్యాలీని ప్రారంభించారు.అనంతరం ఐసీడీఎస్ డైరెక్టర్ కాంతి వెస్లీ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. గర్భిణులకు పోషకాహారం అందివ్వడంతో పాటు వారు ఇంటి వద్ద ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచనలు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషణ లోపం.. అతి పోషణ లోపం వున్న పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాలలో మోగనున్న బడి గంట.. అంగన్వాడీ కేంద్రాలలో ఇకనుంచి బడి గంట మోగనుంది. ఈ ఏడాది 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టనున్న ఈ విధానాన్ని బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ ఆరోగ్య నగర్ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమంలో ఐసీడీఎస్ డైరెక్టర్ కాంతి వెస్లీ ప్రారంభించారు. అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంతో పాటు ప్లే స్కూల్ విద్య కోసం అన్ని కేంద్రాలకు అందిస్తున్న ఆట వస్తువులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆరోగ్య నగర్ అంగన్వాడీ కేంద్రంలో పైలెట్ మెనూగా ఎగ్ బిర్యానీ ని ప్రారంభిస్తున్న ఐ సీ డీ ఎస్ డైరెక్టర్ కాంతి వెస్లి అంగన్వాడీ కేంద్రాలలో వారానికి 2 సార్లు ఎగ్ బిర్యానీ: డీడబ్ల్యూఓ అక్కేశ్వర్ రావుఅంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఇకపై వారంలో రెండు సార్లు ఎగ్ బిర్యానీ పెట్టనున్నారు. ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు కోడిగుడ్లు ఇస్తున్న విషయం తెలిసిందే. ఇందులో 4 రోజులు ఉడికించిన కోడి గుడ్లు.. 2 రోజులు ఎగ్ కర్రీ తో భోజనం పెడతారు. అయితే ఇకనుంచి అంగన్వాడీ కేంద్రాలలో ప్లే స్కూల్ పిల్లలకు వారంలో 2 రోజులు ఎగ్ బిర్యానీ పెట్టనున్నారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ ఆరోగ్య నగర్ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా మధ్యాహ్న భోజనం లో ఎగ్ బిర్యానీ పెట్టారు.

# మహిళా సంఘాలకు ఇచ్చిన యూనిఫామ్స్ విజయవంతంగా కుట్టడం జరిగింది




సందేశం టైమ్స్ -సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 11జూన్: సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండలంలో మహిళా సంఘాలకు ఇచ్చిన యూనిఫామ్స్ విజయవంతంగా కుట్టడం జరిగిందని ఏ పి ఎం టిక్య నాయక్ చెప్పడం జరిగింది సంఘంలో ఉన్న సభ్యులు తమ వంతు కృషి చేసి యూనిఫాం కుట్టి వాటిని సరైన సమయంలో అందించారాన్ని ఇలాంటి అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు అన్నిట్లో ముందుండాలని ఏపీఎం టిక్యా నాయక్ చెప్పటం జరిగింది ఈ సమావేశంలో ఏపి ఎం టిక్య నాయక్ సీసీలు మల్లేశం, యాదయ్య, గోపాల్, శ్రీనివాస్.నరసమ్మ అకౌంటెంట్ సుధాకర్ కంప్యూటర్ ఆపరేటర్ వేణు మండల అధ్యక్షురాలు మమత కార్యదర్శి సంగీత వివో ఏలు నాగమణి పుష్ప తదితరులు పాల్గొన్నారు



# ఖేడ్ లో జాతీయ లోక్ అదాలత్ ..




సందేశం టైమ్స్-సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 11జూన్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మరియు సంగారెడ్డి జిల్లాలోని న్యాయస్థానాల్లో నిర్వహించబడుతోంది అని నారాయణఖేడ్ ఎస్సై విద్య చరణ్ రెడ్డీ తెలియజేశారు, ఇందులో భాగంగా నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కొన్ని కేసులు ముఖ్యంగా ట్రాఫిక్ చలాన్లు, చిన్నపాటి ఫిర్యాదులు,పౌర వివాదాలు పరస్పర ఒప్పందం ద్వారా త్వరితంగా పరిష్కరించబడతాయని తెలియ జేశారు,లోక్ అదాలత్ ద్వారా కేసులు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, సులభంగా పరిష్కారమవుతాయని.కేసు పరిష్కారం అయిన వెంటనే న్యాయబద్ధమైన తీర్పులు ఇవ్వబడతాయని .ప్రజల సమయాన్ని, ఖర్చును ఆదా చేసే ఈ అవకాశాన్ని అందరూ వినియోగిం చుకోవాలని నారాయణఖేడ్ ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి తెలియజేశారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ప్రమాద బీమా ఒప్పందం..





(సందేశం టైమ్స్) జూన్11: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే కోటి రూపాయలు ప్రమాద బీమా పథకం అమలు చేస్తున్నప్పటికీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థ బుధవారం నాడు కుదుర్చుకున్న కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం ఒక చారిత్రక ఘట్టమని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.బుధవారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ఈ ఒప్పందం కుదిరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు.

ఇప్పటికే అమలవుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాలకు గట్టి ఆర్థిక భరోసా లభించిందని అన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అమలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు.పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను పెద్ద ఎత్తున చేపడుతోందని సోలార్ విద్యుత్తు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎలక్ట్రిసిటీ తదితర రంగాలలోకి ప్రవేశిస్తుందనీ, ఈ నేపథ్యంలో బ్యాంకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ శ్రీ అశోక్ చంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకం నేటి నుండి సింగరేణి ఉద్యోగులకు అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ తరహా ఒప్పందాలను ఇతర శాఖలకు కూడా విస్తరించనున్నమని తెలియజేశారు. సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్ట్ లకు తమ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, సింగరేణితో కలిసి ముందడుగు వేయడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఇంకా డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తాను చనిపోతూ.. మరో ఏడుగురికి..

### అవయవ దానం.. మరో ఏడుగురికి ప్రాణదానం





హైదరాబాద్:జూన్ 11(సందేశం టైమ్స్) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన అవయవాలతో మరో ఏడుగురికి ప్రాణదానం చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ హనుమాన్‌పేటకు చెందిన రాలపల్లి రాజు(24) ప్రైవేట్ కంపెనీలో వేబ్రిడ్జ్ ఆపరేటర్. ఈనెల 6వ తేదీన బైక్‌పై వెళ్తుండగా హనుమాన్‌పేట వద్ద స్కిడ్ అయింది. రాజు కిందపడిపోవడంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈనెల 9న వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. నిమ్స్ జీవన్ దాన్ ప్రతినిధులు అవయవదానంపై రాజు తండ్రి ఆదినారాయణకు అవగాహన కల్పించారు. అవయవ దానానికి ఆయన అంగీకరించారు. రాజు శరీరం నుంచి లివర్, 2 కిడ్నీలు, హార్ట్, లంగ్, 2 కార్నియాస్ సేకరించి ఏడుగురు వ్యక్తులకు అమర్చారు.

## అంగన్‌వాడీల్లో ప్రవేశాలపై దృష్టి



గణేశ్‌నగర్, జూన్ 11(సందేశం టైమ్స్) : అంగన్ వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షమ శాఖ ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 10 నుంచి 17 వరకు అమ్మమాట.. అంగన్ వాడీ బాట పేరుతో ఒక్కో రోజు ఒక్కో కార్యక్ర మం నిర్వహించాలని నిర్ణయించింది. ప్రవేశాల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అర్హత ఉన్న పిల్ల లందరూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రణా ళికలు రూపొందించింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వివరిస్తూ సిబ్బంది కార్యక్రమాన్ని కొనసాగించనున్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాలు 10న అంగన్‌వాడీ కేంద్రాలను అలంకరించాలి. తల్లిదండ్రులు, పిల్లలను స్వాగతించాలి. సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలి. సెల్ఫీ తీసుకోవడానికి ప్రోత్సహించాలి. అంగన్‌వాడీ లెవల్ మానిటరింగ్ సపోర్ట్ కమిటీ సభ్యుల ఇతర సంఘాలతో కలిసి గ్రామ స్థాయిలో సమావేశం నిర్వహించాలి.ఫ 11,12న మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను గుర్తించి వారి ఇళ్లను సందర్శించి వారిని అంగన్‌వాడీల్లో చేర్పించాలి. అంగన్‌వాడీ కేంద్రల్లో ప్రీ స్కూల్ విద్య పూర్తి చేసిన పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికేట్ జారీ చేయాలి. వారిని ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలి.ఫ 13 నుంచి 16వరకు బోధన సామగ్రిని అమర్చి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించాలి

# ఈసారీ ఆలస్యమేనా?



**చేపపిల్లల పంపిణీపై కసరత్తు చేయని సర్కార్**

**ఇప్పటికే టెండర్లు పూర్తి కావాల్సి ఉంది**

**చేపపిల్లల పంపిణీపై నివేదిక కోరని సర్కార్**

**ఆలస్యమైతే చేపల ఎదుగుదల ఉండదంటున్న మత్స్యకారులు**

యాదాద్రి. జూన్ 11(సందేశం టైమ్స్) : నైరుతి రుతుపవనాలు ముంచుకొస్తున్నా యి. జూన్‌లో భారీగా వర్షాలు కురిసే అవకా శం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈసారి వర్షాలు కురియగా నే చెరువుల్లో చేపపిల్లల పంపిణీ చేపట్టాలని మత్స్యకారులు సన్నద్ధమవుతున్నారు. అయి తే ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు చేపల పంపిణీపై ఎటువంటి కార్యాచరణ లేదు. కనీసం టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభించకపోవడంతో సాగునీటి వనరులను నమ్ముకున్న మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లల పంపిణీ ఆలస్యంకానుంది. దీంతో మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం 2016 నుంచి మత్స్యకారుల కు ప్రతీ ఏడాది ఉచితంగా చేపపిల్లలను పంపి ణీ చేస్తోంది. గతేడాది రాష్ట్రంలో ప్రభుత్వం మా రడంతో ఈ పథకాన్ని నూతనంగా ఏర్పాటైన సర్కారు కొనసాగిస్తుందా? లేదా అన్నది సందిగ్ధ త వ్యక్తం కాగా గతంలో మాదిరే 100 శాతం సబ్సిడీపై చేపపిల్లలను పంపిణీ చేయాలని నిర్ణయించింది.అయితే నిర్ణయం తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈసారి కూడా చేపల పంపిణీ ఆలస్యం కానుంది. సాధారణంగా మే నెలాఖరులోగా చేపపిల్లల పంపిణీ టెండర్ల ప్రక్రి య పూర్తి చేయాలి. కానీ ఇప్పటి వరకు ప్రభు త్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు. జిల్లాలో మొత్తం 171మత్స్య పారిశ్రామిక సహకార సం ఘాలు, 15మహిళా మత్స్యపారిశ్రామిక సంఘా లు,ఒకటి మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘాలు ఉన్నాయి. ఈసంఘాల్లో మొత్తం 10,345 మంది మత్స్యకారులు ఉన్నారు. వీరంతా చేపలు, రొయ్యలను విక్రయించి జీవనం సాగిస్తున్నారు. చేపపిల్లల పంపిణీలో ఇప్పటి వరకు ఏఒక్క ఏడాదిలోనూ సరైన సమయంలో పంపి ణీ చేయలేదు. ఈసారి ముందస్తుగా టెండర్లు పూర్తి చేస్తారని ఆశించినా, ఆ మేరకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టడంలేదని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**సరైన సమయంలో వదిలితేనే**

ప్రభుత్వం పంపిణీ చేసే చేపపిల్లలను సరైన సమయంలో చెరువుల్లో వదిలితేనే మత్స్యకారుల కు ప్రయోజనం ఉంటుంది. ఆలస్యమైన పక్షంలో చేపల ఎదుగుదల ఉండదని మత్స్యకారులు అంటున్నారు. చేప, రొయ్య పిల్లలను జూన్, జూలై నెలల్లో చెరువుల్లో పంపిణీ చేసిన పక్షంలో ఆరు నెలల్లోగా రెండు నుంచి మూడు కిలోల వరకు ఎదుగుదల ఉంటుంది. ఈ చేపలకే మార్కెట్‌లో ధర కూడా ఉంటుంది. అయితే ఆలస్యంగా చేపలు పంపిణీతో చేపలు ఒకటిన్నర కిలోలు కూడా ఎదగడం లేదని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపపిల్లల పంపిణీపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

**చేపపిల్లల పంపిణీపై నివేదిక కోరని సర్కార్**

ప్రతీ ఏడాది ఉచితంగా చేపపిల్లల పంపిణీపై జిల్లాల వారీగా ప్రభుత్వం నివేదికలు కోరుతోంది. ఈ ఏడాది పంపిణీపై ఇప్పటి వరకు ఎలాంటి కసరత్తు చేయలేదు. జూన్‌లో టెండర్లు పూర్తయిన పక్షంలో చెరువుల్లో నీరు చేరగానే పిల్లలు పంపిణీ చేస్తే బాగుంటుందని మత్స్యకారులు కోరుతున్నారు. అయితే గతేడాది మాదిరిగానే ఈసారి కూడా ఆగస్టులో టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో వానాకాలంలోని వర్షాలు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని 17మండలాల్లోనూ ఓ మోస్తారు వర్షాలు కురిశాయి. భారీవర్షాలు కురిసిన పక్షంలో చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చే అవకాశం ఉంది. జిల్లాలో మొత్తం 803 చెరువులు ఉన్నాయి. జిల్లాయంత్రాంగం గుర్తించిన చెరువుల్లో ప్రతీ సంవత్సరం చేపపిల్లలను పంపిణీ చేస్తారు. గత ఏడాది జిల్లాలో దాదాపు 400 చెరువుల్లో చేపపిల్లలను వదిలేందుకు జిల్లా మత్స్యశాఖ చర్యలు తీసుకుంది. ఈసారి చెరువుల్లో చేరిన నీటి లభ్యత ఆధారంగా సీడ్‌ను పంపిణీ చేయనున్నారు.

**చేపపిల్లల టెండర్లు పూర్తికాలేదు :రాజారాం, జిల్లా మత్స్యశాఖ అధికారి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్స్యకారులకు ఉచితంగా చేపల పిల్లల పంపిణీపై ప్రక్రియను చేపడుతున్నాం. ఇప్పటివరకు సీడ్ పంపిణీపై టెండర్ల ప్రక్రియ పూర్తికాలేదు. టెండర్లు పూర్తికాగానే జిల్లాలోని మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయనున్నాం. వానాకాలంలో చెరువుల్లో నీటి నిల్వ ఆధారంగా చేప పిల్లలను పంపిణీ చేయనున్నాం

## పోడు రైతులపై వేధింపులు ఆపాలి




కాగజ్‌నగర్,జూన్ 11(సందేశం టైమ్స్) : సిర్పూరు నియోజకవర్గంలో పోడు రైతులను అటవీ శాఖ అధికారులు వేధిస్తున్నారని, వెంటనే ఆపాలని కోరుతూ హైదరాబాద్‌లోని ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు(పీసీసీఎఫ్) డాక్టర్ సువర్ణకు సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిర్పూరు నియోజకవర్గంలో ప్లాంటేషన్ పేరిట అటవీ శాఖ అధికారులు పోడు రైతులను వేధిస్తున్నట్టు తెలిపారు. పోడు భూముల్లో మొక్కలు నాటుతామని పోడు పనులను అడ్డుకుంటున్నట్టు వివరించారు. అనంతరం పీసీసీఎఫ్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎల్ములే మల్లయ్య, అంకులు తదితరులు ఉన్నారు.

## అలా చేస్తే ఎంతటి వారినైనా వదలం..

### పోలీస్ శాఖ హెచ్చరిక


హైదరాబాద్,జూన్ 11(సందేశం టైమ్స్): చేవెళ్లలోని త్రిపుర రిసార్ట్‌పై పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. ఈ రిసార్ట్‌లో ఫోక్ సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీ నిర్వహిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి దాటక కూడా పెద్దఎత్తున డీజే శబ్దాలు రావడంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు రిసార్ట్‌పై ఒక్కసారిగా మెరుపు దాడి చేశారు. ఈ క్రమంలో పార్టీలో పెద్దఎత్తున విదేశీ లిక్కర్ పట్టుబడింది. అంతేకాకుండా గంజాయి సేవిస్తూ ఓ వ్యక్తి పోలీసులకు చిక్కాడు. మంగ్లీ తీరుపై సీరియస్ అయిన పోలీసులు ట్వీట్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారిపై అయినా చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.

**పోలీసుల ట్వీట్**

'అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న రిసార్ట్‌పై చేవెళ్ల పోలీసులు దాడి చేశారు. చట్టాలు పాటించకుండా ఎలా పడితే అలా వ్యతిరేకంగా వ్యవహరిస్తామంటే పోలీసులు ఝులిపించి గాడినపెట్టాల్సి వస్తుంది. ఎంతటి ప్రముఖులైనా డ్రగ్స్ లాంటి వాటిని వాడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడం' అంటూ తెలంగాణ పోలీసు శాఖ ట్వీట్ చేసింది.







కాగా.. సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో గంజాయి కలకలం రేపింది. చేవెళ్లలోని త్రిపుర రిసార్ట్‌లో సింగర్ మంగ్లీ పుట్టిన రోజు పార్టీని నిర్వహించారు. ఈ పార్టీకి సెలబ్రిటీలు దివి, కాసర్ల శ్యామ్, జబర్దస్త్ రవి, సింగర్ ఇంద్రావతి హాజరయ్యారు. అయితే ఎంతో ఉల్లాసంగా జరుగుతున్న బర్త్‌వేడుకల్లో పోలీసులు ఎంట్రీ ఇచ్చి షాకిచ్చారు. రిసార్ట్ నుంచి పెద్ద శబ్దాలు రావడంతో స్థానికులు ఇచ్చిన సమాచారంతో చేవెళ్ల పోలీసులు రిసార్ట్‌పై దాడి చేశారు. త్రిపుర రిసార్ట్‌లో విపరీతమైన సౌండ్ పొల్యూషన్‌తో మంగ్లీ పార్టీ నిర్వహించింది. పార్టీకి వచ్చిన ఫ్రెండ్స్‌కు మంగ్లీ లిక్కర్ సరఫరా చేయించింది. పార్టీ కోసం పెద్దఎత్తున విదేశీ లిక్కర్‌ను తెప్పించారు. పార్టీకి అటెండ్ అయిన ఓ వ్యక్తికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది.రైడ్ చేసే సమయంలో రిసార్ట్‌లో మంగ్లీకి సంబంధించిన 50మంది సన్నిహితులు ఉన్నారు. మొత్తం 48 మందికి పోలీసులు డ్రగ్స్ టెస్ట్ చేశారు. టెస్ట్ సమయంలో పార్టీలో పాల్గొన్నవారు పోలీసులను ముప్పు తిప్పలు పెట్టారు. డ్రగ్ పరీక్షల సమయంలో పోలీసులతో మంగ్లీ స్నేహితురాలు దివి ర్యాష్‌గా బిహేవ్ చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా సోదాలు జరపడానికి వచ్చిన పోలీసులపై సింగర్ మంగ్లీ వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. పార్టీకి ఎలాంటి అనుమతి లేదని పోలీసులు చెబుతున్నా సరే.. సింగర్ మంగ్లీ వారిపై దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బర్త్‌డే రోజే మంగ్లీపై చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

# చెరువులో పడి యువకుడు మృతి

సంతనూతలపాడు, జూన్ 11(సందేశం టైమ్స్): సంతనూతలపాడు పెద్ద చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. ఏఎస్ఐ వెంక ట్రావు తెలిపిన వివరాల మేరకు.. చీమకుర్తికి చెందిన నేరెళ్ల వెంకటేష్ (25) మధ్యాహ్నం చీమకుర్తి నుంచి ఒంగోలుకు ఆటో లో బయలుదేరాడు. రాత్రి 10 దాటిన అతను ఇంటికి చేరుకోకపోవడంతో చుట్టుపక్కల వారిని, వేరే ఊళ్లలో బంధువులను కుటుంబసభ్యులు విచారించారు. ఈక్రమంలో సాయంత్రం స్థానికులు కొందరు పెద్దచెరువు వైపు గా వెళుతుండగా మృతదేహం నీటిలో తేలియాడు తున్న విషయం గుర్తించి పోలీసులకు సమాచా రం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు చేరుకుని వెంకటేష్ మృతదేహంగా గుర్తించి కన్నీరుమున్నీరు అయ్యారు. పో లీసులు చెరువులో నుంచి మృతదేహాన్ని తీసి పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తర లించారు. మార్గం మధ్యలో సంతనూతలపాడు చెరువు వద్దకు కాలకృత్యాలు తీర్చుకునేందుకు దిగిఉంటాడని, ప్రమాదవశాత్తు నీటిలో పడి వెంకటేష్ మృతి చెంది ఉంటాడని భావిస్తున్నా రు. మృతుడు తండ్రి పున్నారావు ఫిర్యాదు మేర కు పోలీసులు కేసు నమోదు చేశారు.

# సహకార శాఖలో బదిలీలు

## ఒంగోలులోని డీసీవో కార్యాలయం
## డీసీఏవోగా రవిరాజశేఖర్



ఒంగోలు, జూన్ 11 (సందేశం టైమ్స్) : సహకార శాఖలో పలువురు అధికారులు బదిలీ అయ్యారు. ఈమేరకు రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా సహకార ఆడిట్ అధికారి (డీసీఏవో)గా పనిచేస్తున్న పోలిశెట్టి రాజశేఖర్‌ను కావలి డివిజనల్ సహకారాధికారిగా బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా గుడూరు డివిజనల్ సహకారాధికారిగా పనిచేస్తున్న జి.రవిరాజశేఖర్‌ను ఇక్కడ డీసీఏవోగా నియమించారు. ఒంగోలు డివిజనల్ సహకారాధికారిగా పల్నాడు జిల్లా సహకార అడిట్ అధికారిగా పనిచేస్తున్న డి. శ్రీనివాసరావును నియమించారు. ఇక్కడ డీసీఏవోగా పనిచేస్తున్న పి.రాజశేఖర్ ఒంగోలు డివిజనల్ సహకారాధికారిగా కూడా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పి.రాజశేఖర్ మంగళవారం ఇక్కడి నుంచి రిలీవ్ అయ్యారు. డీసీఏవోగా రవి రాజశేఖర్, ఒంగోలు డీఎల్‌సీఏగా శ్రీనివాసరావులు బాధ్యతలు స్వీకరించారు. సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్లుగా పనిచేస్తున్న పలువురు అధికారులు కూడా బదిలీ అయ్యారు. వినుకొండ ఎస్‌డీఏకేసీవోగా పనిచేస్తున్న ఎన్.సురేంద్రబాబును ఒంగోలు ఎస్‌డీఎల్‌సీవోగా నియమించారు అద్దంకి ఎస్‌డీఎల్‌సీవోగా పనిచేస్తున్న ఎల్.సుధాకరరావును చీరాలకు బదిలీ చేశారు. కందుకూరు ఎస్‌డీఎల్‌సీవోగా పనిచేస్తున్న వేణుగోపాలరావును ఒంగోలు జిల్లా సహకారాధికారి కార్యాలయానికి స్థానచలనం కల్పించారు. గిద్దలూరు ఎస్‌డీఎల్‌సీవోగా పనిచేస్తున్న జి.వీరప్రసాద్‌ను మార్కాపురానికి బదిలీ చేశారు. పలువురు సీనియర్ ఇన్‌స్పెక్టర్లు కూడా బదిలీ అయిన వారిలో ఉన్నారు. దర్శి ఎస్‌డీఎల్‌సీవో కార్యాలయంలో పనిచేస్తున్న జీవీ.ప్రసాదరావును బాపట్లకు, అద్దంకిలో పనిచేస్తున్న వై.వెంకటేశ్వరరావును దర్శికి, బి.మాధురిని ఒంగోలు నుంచి కందుకూరు, అద్దంకిలో పనిచేస్తున్న టి.శ్రీనివాసులును ఒంగోలుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.




అనకాపల్లి/ జూన్ 11(సందేశం టైమ్స్) : రుతుపవనాల ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా ముసురు వాతావరణం నెలకొంది. అనకాపల్లి, పరవాడ, మాకవరపాలెం, సబ్బవరం, ఎస్.రాయవరం, కశింకోట, ఎలమంచిలి, మాడుగుల, మునగపాక, అచ్యుతాపురం, రావికమతం, తదితర మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. మిగిలిన మండలాల్లో ఆకాశం మేఘావృతమై, అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిశాయి. కొన్నిచోట్ల ఉరుములు, పిడుగులతోపాటు ఈదురుగాలులు వీచాయి. ఈ వర్షం కూరగాయల పంటలకు మేలు చేస్తుందని రైతులు చెబుతున్నారు.కాగా వడగాడ్పులతో వేడి వాతావరణం నెలకొనగా, ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై జల్లులు పడడంతో వాతావరణం చల్లగానే వుంది. దీంతో ప్రజలు ఊరట చెందారు. కాగా రాగల ఐదు రోజులు జిల్లాలో ఆకాశం మేఘావృతమై ఉండి మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34 నుంచి 35.2 డిగ్రీల మధ్య నమోదు అవుతాయని స్థానిక ఆర్‌ఏఆర్‌ఎస్ ఏడీఆర్ డాక్టర్ ముకుందరావు తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను అనుకూలంగా మార్చుకుని కూరగాయల పంటలను... ముఖ్యంగా తీగజాతి పంటలను విత్తుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అరటిలో సిగతోక తెగులు ఆశించి, వర్షాలు అధికమైతే తెగులు వ్యాపించే అవకాశం ఉందని, దీని నివారణకు ప్రాపికోనజోల్ మందును పిచికారీ చేయాలని చెప్పారు. భూమిలో అధిక తేమ వల్ల అరటి దుంపలు కుళ్లిపోకుండా వుండడానికి కాపర్‌ఆక్సీక్లోరైడ్ మందును లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కలిపి దుంప చుట్టూ తడిసేలా మందు నీటిని పోయాలన్నారు.పట్టణంలో ఈదురు గాలులు, ఉరుములు, పిడుగులతో సుమారు అర్ధగంటపాటు భారీ వర్షం కురిసింది. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఒక కొబ్బరి చెట్టుపై పిడుగు పడి కొమ్మలు కాలిపోయాయి.

# బాల్య వివాహాలను అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు



పాడేరు, జూన్ 11(సందేశం టైమ్స్) : బాల్య వివాహాలను అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సుంద్రుపుట్టు అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాలు, బాలికల విద్య, పోషకాహారం, కెరీర్ గైడెన్స్, రుతుక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కిషోర బాలికలకు నిర్వహించిన కిశోర వికాసం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను బాలికలు, వారి తల్లిదండ్రులకు వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.

# దారి కష్టాలు తప్పవా?



## విజిలెన్స్ నివేదిక రాకపోవడంతో నిలిచిన బందమానుగూడ-టేకుమానుగూడ రహదారి నిర్మాణం
## గత వైసీపీ సర్కారు హయాంలో మంజూరు
## అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు
## కాంట్రాక్టర్ల తీరుపై విమర్శలు
## కొనసాగుతున్న విజిలెన్స్ విచారణ
## క్లియరెన్స్ రాక నిలిచిన రోడ్ల నిర్మాణాలు
## గిరిజనులకు తప్పని ఇబ్బందులు

సీతంపేట జూన్ 11(సందేశం టైమ్స్) : సీతంపేట గిరిజనసంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో గతంలో నిర్మించిన రహదారి పనులపై విజిలెన్స్ అధికారులు చేపడుతున్న విచారణ ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. వాటిపై వచ్చిన ఆరోపణల మేరకు ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలోని రోడ్లను విజిలెన్స్ ఎస్పీ ఆధ్వర్యంలో టెక్నికల్ టీం సభ్యులు మూడు విడతల్లో పరిశీలించారు. ఇంకా పాతపట్నం, పలాస, మందస, మెళియాపుట్టి, హిరమండలం మండలాల్లో నిర్మించిన రహదారుల పనులపై విచారణ చేపట్టాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. కాగా గతంలో చేపట్టిన రహదారి పనులు సగంలో నిలిచిపోగా.. వర్షాకాల సీజన్‌లో అవి మరింతగా పాడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజిలెన్స్ అధికారుల విచారణ పూర్తిచేసి నివేదిక ఇస్తే కాని వాటి పనులు పునఃప్రారంభించే పరిస్థితి లేదు. దీంతో గిరిజనులకు ఇప్పట్లో రహదారి కష్టాలు తప్పేటట్లు లేవు. మొత్తంగా 36 రహదారుల పనులకు క్లియరెన్స్ రావల్సి ఉంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019- 2023) గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించారు. ఉపాధి నిధులతో ఈ పనులు చేట్టారు. అయితే ఐటీడీఏ పరిధిలో సీతంపేట, పాతపట్నం, మందస, పలాస, మెళియాపుట్టి, హిరమండలం మండలాల్లో చేపట్టిన రహదారి నిర్మాణ పనుల్లో అవినీతి, అక్రమాలు జరిగినట్లు శ్రీకాకుళం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి గతంలో ఫిర్యాదులు వెళ్లాయి. మొత్తంగా ఆయా మండలాల్లో 36 రహదారుల్లో రూ.54.88 కోట్లు అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. సంబంధిత విజిలెన్స్ అధికారులు ఇప్పటికి మూడు పర్యాయాలు సీతంపేట ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించారు. అప్పట్లో నిర్మించిన రహదారి నిర్మాణ పనులు, నాణ్యత ప్రమాణాలు నిగ్గుతేల్చే పనిలో ఉన్నారు. ఇదిలా ఉంటే ఏవైతే రహదారుల్లో అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయో ఆ రహదారుల పరిస్థితి పరమ అధ్వానంగా మారింది. దీంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - సీతంపేట గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖలో కాంట్రాక్టర్ల హవా నడుస్తోంది. ఇంజనీరింగ్ అధికారులకు నచ్చిన వారికి పనులతో పాటు కార్యాలయంలో ఏం కావాలన్నా సొంతంగా చేసుకునే వెసులుబాటు ఉంది. ఇటీవల ఓ కాంట్రాక్టర్ ఆ శాఖ కార్యాలయంలోని కంప్యూటర్‌లో నిక్షిప్తమైన ఎస్టిమేట్‌లను సొంతంగా ప్రింట్‌లు తీసుకోవడం కనిపించింది. ఎంబుక్‌లను కాంట్రాక్టర్లే నేరుగా కార్యాలయ బీరువా నుంచి వెతికి తీసుకుపోవడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. ఇదేమిటని అడిగేవారు లేకపోవడంతో ఇంజనీరింగ్ శాఖ కార్యాలయంలో కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తు న్నారనే విమర్శలూ లేకపోలేదు. పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు వెళ్లాలంటే కాంట్రాక్టరే ఓ ప్రైవేటు వాహనాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. పని జరిగే ప్రదేశానికి తీసుకువెళ్లి, తీసుకురావాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొంది. అలా కాంట్రాక్టర్లు చేయకుంటే ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులను పరిశీలించరని, బిల్లు రికార్డింగ్ చేయరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.హా- ఇక పాతపట్నం డివిజన్ పరిధిలోని ఓ ఇంజనీరింగ్ ఏఈ ఏకంగా కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన విషయాన్ని అప్పట్లో 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చింది. దీనిపై కూడా సంబంధిత ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. కానీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఇలా ఈ శాఖపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నా సంబంధిత శాఖ అధికారుల్లో ఎటువంటి మార్పు రాకపోవడం శోచనీయం.

**పనులు నత్తనడకనే..**

ఐటీడీఏ పరిధిలోని 20 సబ్‌ప్లాన్ మండలాల్లో గిరిజనసంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపడుతున్న వివిధ రకాల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. ఉపాధి పథకం ద్వారా నిరిస్తున్న రహదారి పనులకు ఇప్పటికీ బిల్లులు చెల్లింపులు జరగలేదు. దీంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. ఇతర గ్రాంట్ నిధులతో నిర్మిసున్న పనులకు సంబంధించి బిల్లులు రికార్డింగ్ చేయడంలో ఇంజనీరింగ్ సిబ్బంది అలసత్వం వహిస్తున్నారు. దీంతో కాంట్రాక్టర్లు అర్ధాంతరంగా పనులను నిలిపివేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయం(2018)లో చేపట్టిన ఆశ్రమ పాఠశాలల మరమ్మతు పనులకు సంబంధించిన(మెంటినెన్స్ గ్రాంట్)బిల్లులు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. కొన్ని బిల్లులను ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులు తమకు నచ్చిన కాంట్రాక్టర్లకు చెల్లించారు. ఇంకా 50కి పైగా వర్క్‌ల బిల్లులను చెల్లించాల్సి ఉంది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006